

# మృతురాలి కుటుంబానికి

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిరుమణి దశరథం మృతి విషయం తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు, బాధిత కుటుంబానికి తమ ట్రస్టు ద్వారా ?3,000/- ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ గారు ?2,000/- ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఆపన్న హస్తంగా నిలుస్తామని, తదుపరి అన్ని అవసరాలకు ట్రస్టు అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్,మోహన్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,జనార్ధ గౌడ్,యాదయ్య గౌడ్,తిరుపతి,మల్లేష్,వెంకటేష్ గౌడ్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సత్తిరెడ్డి,కృష్ణయ్య గౌడ్,గుంద్రాతి శంకర్ గౌడ్

# విద్యార్థులకు పాటి ఫైడ్ బిర్యానీ రద్దు చేయాలి

ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ప్రైమరీ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో కొన్ని సమస్యలు ఉన్నాయని గుర్తించారు.ప్రభుత్వ స్కూళ్లకు పంపిణీ చేసే పాటి ఫైడ్ బియ్యాన్ని పోషకాహారంగా ఉపయోగించమని ఆదేశాలు ఇచ్చారు.అయితే, ఈ బియ్యం నీళ్లలో పోస్తే పైకి తేలిపోతున్నదని, తగిన విధంగా ఉడకడం లేదని, తద్వారా విద్యార్థులకు జీర్ణకోశ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.పిల్లల కడుపు ఉబ్బడం, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్న విషయమని వనంపల్లి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.విద్యాశాఖ అధికారులు పాటి ఫైడ్ బియ్యం వినియోగం తక్షణమే రద్దు చేయాలి.ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఇది వేగంగా ఉడకడం వల్ల ఆరోగ్య పరంగా అనుకూలంగా ఉంటుంది.మధ్యాహ్న భోజన కార్మికులపై ఆరోపణలు చేసేందుకు బలి పశువులుగా మార్చవద్దని హెచ్చరించారు.23 సంవత్సరాలుగా పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించడం అన్యాయమని వాపోయారు.ఈ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు,మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభావవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రతలు

పాపన్నపేట మండల పశువైద్యాదికారి డాక్టర్ సౌమ్య రెడ్డి



మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధిపాపన్నపేట్ మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రతలు తీసుకోవాలని పాపన్నపేట మండల పశువైద్యాదికారి డాక్టర్ సౌమ్య రెడ్డి శనివారం నాడు జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక గర్భస్త పరీక్షలు నిర్వహించి తగిన. మందులు అందజేశారు ఈ సందర్భంగా ఆమె రైతులకు పశుపోషణ పై అవగాహనా కలిపిస్తూ పాడి పశువులు పెయ్యాలు సకాలంలో ఎదకు వచ్చేలా మరియు చుడి కట్టేలా చూడాలని అన్నారు. మరియు ప్రతీ పశువుకు వ్యాధి నిరోధక పోషణ గురుంచి వివరించారు. ఈ సందర్భంగా శిభిరంలో 57 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు11 పశు వులకు గార్భాదారణ టీకాలు.52దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున పాటిల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సలావుద్దీన్, సతీష్ కుమార్, గోపాల్, శివాజీ, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు షర్ఫుద్దీన్, సాయిలు, బాలరాజ్, సిబ్బంది యాదయ్య సుధాకర్ పాల్గొన్నారు

## రైతు పండుగకు బయలుదేరిన నాయకులు

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధిరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పండగ మహిబుబ్ నగర్ బహిరంగ సభకి మన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు పాపన్నపేట మండలం మెదక్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పాపన్నపేట మండల అధ్యక్షుడు గోవింద నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, రమేష్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాపన్నపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మాధురి,ఏఈఓ జనార్ధన్ కానిస్టేబుల్ భాసవరాజ్ అన్ని గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు



## షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో విద్యాశాఖ మంత్రిని లేకుండా పాలన కొనసాగించడం విద్యావ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని వామపక్ష విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ముఖ్యంగా, మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపాలు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ కారణంగా అనారోగ్యానికి గురవుతున్న ఘటనలపై స్పందన లేకపోవడాన్ని ఖండించారుఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహన్ మాట్లాడుతూ, విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆపాలన్నారు. వరుస ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం మెలుకువ లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు.వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ పిలుపు మేరకు నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయాలని నిర్ణయించాయి. షాద్ నగర్ నియోజకవర్గంలోని పాఠశాలలు బంద్ చేయడంలో విద్యార్థి సంఘాలు విజయవంతంగా ముందంజ వేశారు.పాల్గొన్న నాయకులు: ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్షాద్ నగర్ అధ్యక్షుడు నరేష్నాయకులు రాహుల్, సాయి, సుమేర్ శివ శంకర్,వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మధ్యాహ్న భోజన నాణ్యతకు గట్టి నియంత్రణ విధించి, విద్యా వ్యవస్థను మెరుగుపర్చాలని కోరారు.




## తొర్రూర్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం...



మన సాక్షి గొంతుక/ నవంబర్ 30. తొరూర్ డివిజన్ కేంద్రంలో వామ పక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంధు కార్యక్రమం రాష్ట్ర నాయకులు బంధు మహేందర్ ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? గురుకుల సంక్షేమ హాస్టల్లు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు(ఏఐఎస్ఎఫ్) (పి డి ఎస్ యు)నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ %ఖ%.సంతోష్ కుమార్ మండల నాయకులు పి డి ఎస్ యు మండల అధ్యక్షులు.%చీ%.రామ్ చరణ్, నాయకులు సుమేర్ శివ శంకర్ ఏఐఎస్ఎఫ్ నరేష్ నాయకులు రాహుల్ సాయి తదితరులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాదిపైన ప్రజలు అందరూ అవగాహన కలిగి ఉండాలి...




మన సాక్షి గొంతుక/ నవంబర్ 30.తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రజలు కుష్టి వ్యాధుల పట్ల వారికి అవగాహన కల్పించేల ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని డాక్టర్ మానస సూచించారు డిసెంబర్ 2 నుండి డిసెంబరు 15 వరకు కుష్టు వ్యాది గుర్తింపు సర్వే చేపట్టనున్న సందర్భంగా యం ఎల్ హెచ్చు పి లు, సూపర్ సూపర్ వైజర్లు,ఏ యన్ యం లకు, ఆశాలకు కుష్టు వ్యాది పైన డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అవగాహన కల్పించారు. 14 రోజుల పాటు 81 టీంలు 81 మంది మెల్ వాలెంట్రీరులు కలిపి మొత్తం 162 మంది తో ఆరోగ్య కార్యకర్తలు ఇంటి ఇంటికి వెళ్ళి ఇంటిలోని అందరికీ పరీక్షలు చేసి ఎవరైనా కుష్టు వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అవుతె వారికి వెంటనే ( యం డి టి)బహుళ అవుశధ చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి ప్రాథమిక దశలో తెలుపు రంగు, గోదుమ రంగు, ఎరుపు మచ్చలు వాటిపై స్పర్శజ్ఞానం కోల్పోవడం ,చెమటలు రాకపోవడం,రోమాలు ఊడి పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ లాంటి లక్షణాలు ఉన్నట్లు అవుతె దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రియాంక మాట్లాడుత కుష్టు వ్యాది ప్రాథమిక దశలో కనుగోనడం వల్ల అంగ వైకల్యం అరికట్ట వచ్చని తెలియచేశారు ఈ కార్యక్రమంలో తదితర సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది

# మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి...

చిట్టిమల్ల మహేష్ – జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి...



మన సాక్షి గొంతుక/ నవంబర్ 30. డిసెంబర్ ఒకటో తారీకున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు తొర్రూరు మండలంలోని మాలలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని చిట్టిమల్ల మహేష్ పిలుపునివ్వడం జరిగినది తొర్రూరు పట్టణంలోని స్థానిక సంఘ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గారా అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింహగర్జన సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగినది ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభలో మాలల సత్తా నిరూపించాలని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు 1000 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తిచేసుకుని హైదరాబాదులో నిర్వహించే ఈ సభ దేశంలో దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజ్యాధికారమే లక్ష్యంగా మనువాదులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని భవిష్యత్తులో వర్గీకరణ గురించి ఈ నిర్ణయం తీసుకున్న ఆ రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరడం జరిగినది భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరం ముందుండి పోరాడి సద్ది మూటలు కట్టుకొని రేపు హైదరాబాద్కు బయలుదేరాలని విజ్ఞప్తి చేయడం జరిగినది ఈ సమావేశంలో జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ తొర్రూరు మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్ మండల నాయకులు రాయపల్లి రవి యనమాల శ్రీనివాస్ గార సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతం చేయాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం అర్బన్ డేలో భాగంగా డిసెంబర్ 1 నుంచి 9 వరకు రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న యాచారం మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు లక్ష్మీ కళ దంపతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామిని శనివారం కార్తీక మాసం, బహుళ చతుర్దశి సందర్భంగా బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసిన యాచారం మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు లక్ష్మి కళ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామిని దక్షిణ కాశీగా పిలువబడుతుందని, మంచాల మండల ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని బుగ్గ రామలింగేశ్వర స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఆలయ చైర్మన్ ఆనంగల యాదయ్య పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ప్రాణమఠం ప్రాజెక్టు పనులు ప్రారంభం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో రూ. పన్నెండు లక్షలతో నిర్మిస్తున్న ప్రాణ మఠం ప్రాజెక్టు పనులు శనివారం మోక్ష జ్యువెలర్స్ హైదరాబాదులో ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి, ప్రాణ మఠం దాత రాపోలు లీలావతి వెండికి పూజ చేశారు. ప్రాణమఠం పూర్తి కావడానికి మూడు నెలల సమయం పడుతుందని మోక్ష జ్యువెలర్స్ యజమాని జగన్మోహన్ తెలిపారు. ఈ ప్రాజెక్టు మాకు రావడం చాలా సంతోషంగా ఉందని, చరిత్రలో మేము చేసిన పనులు మరకత శివాలయంలో జీవితకాలం ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ప్రధానమంత్రి బాల్యవివాహ ముక్త భారత్ అనే పిలుపు మేరకు శనివారం స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కాలేజీ లో ఇబ్రహీంపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు ఇబ్రహీంపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నరెడ్ల అంజన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల చట్టం గురించి వివరంచారు. 18 సంవత్సరాలు బాలికలకు 21 సంవత్సరాలు బాలురకు నిండని వారిని మైనర్లుగా గుర్తిస్తారని..మైనర్ బాలబాలికల వివాహం చట్ట వ్యతిరేకమని చెల్లుబాటు కాదని అలాగే అందుకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు గాని ఇతర వ్యక్తులకు గాని రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఉంటుందని తెలిపారు.అలాగే విద్యార్థులు పూర్తిగా విద్యపైనే దృష్టిసారించి ఉన్నంతంగా ఎదుగాలని తప్పుడు మార్గాలు ఎంచుకుని క్రిమినల్ కేసుల్లో రాకూడదు అని సూచించారు,



# 300 అంగన్వాడీలకు ఒకే వాష్ రూమ్

## బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు దొడ్డి శ్రీనివాస్,




మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్ర,చర్చనీయాంశమయ్యాయి. ఫరూక్‌నగర్ మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జన కళ్యాణ్ దివాస్ పర్యటన సందర్భంగా, అంగన్వాడీ సమావేశాలు చెట్ల కింద నేలపై నిర్వహించాల్సిన పరిస్థితిని బీఎస్పీ నాయకులు గమనించారు. సుమారు 300-400 మంది అంగన్వాడీ టీచర్లు సమావేశాలకు హాజరుకావడం జరుగుతుందని, కానీ కనీసం ఒకే వాష్‌రూమ్‌తో సరిపెట్టాల్సి వస్తోందని కార్యకర్తలు తమ బాధను వ్యక్తం చేశారు. పైగా, సమావేశాలకు తగిన షెల్టర్ లేకపోవడం, ప్రాథమిక సదుపాయాల కొరత తమ పనిని మరింత కష్టతరం చేస్తోందని వాపోయారు. బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ హక్కుగా గుర్తించిన కనీస సదుపాయాలను అందించడంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం, టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. సంబంధిత జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు తగిన సౌకర్యాలు కల్పించకపోతే, బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు దొడ్డి శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో షాద్ నగర్ అసెంబ్లీ కోశాధికారి గాదెపాక మోజెస్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేరేటి రాజు, ఫరూక్‌నగర్ ఉపాధ్యక్షుడు కోస్గి రాజు, సీనియర్ నాయకులు గుండేటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ

## సహాయ కార్యదర్శి గా వేముల శ్రీనివాస్



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 30:తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ పద్మశాలి నేత వేముల శ్రీనివాస్ ను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గా నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులురాపోలు వీర మోహన్ గురు వారం ఉత్తర్వులు జారీచేశారు. ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వీర మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అతని నియామకానికి కృషి చేసిన తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# కాసులు కురిపిస్తున్న కలప దందా



మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధిఅడవుల రక్షణకు ప్రభుత్వాలు పనిచేస్తుంటే.. అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా కలప తరలిస్తున్నారు. అధికారుల కంట పడకుండా ఈ చీకటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అటవీని రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, బొలెరో వాహనాలు, లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. పాపన్నపేట మండలంలో మండలంలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. టన్నుల అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోందనే ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా.. అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా దాడులు చేసి, కేసులు నమోదు చేస్తూ.. పెద్ద ఎత్తున కలపను పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీలు ముసుగులో కలప రవాణా సాగుతుంది. ఇంతా జరుగుతున్నా అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు మేలుకోకుంటే భవిష్యత్తులో ఎన్ని మొక్కలు నాటినా నిష్ప్రయోజనమేనని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నరికివేత, రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరిన మెదక్ రగ్బీ టీమ్



మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి ఈ నెల 5వ తేది నాడు చెగుంట లోని ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి రగ్బీ సెలెక్షన్ లో మెదక్ జిల్లాకు సెలెక్ట్ అయిన క్రీడాకారులతో ఈ నెల 30,వచ్చే నెల 1,2 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని స్టేడియం గ్రౌండ్ లో జరిగే యస్.జి. ఎఫ్ అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా జట్టు తరలి వెళ్ళడం జరిగిందని కొచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు. గత సంవత్సరం మెదక్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించగా,బాలుర జట్టు తృతీయ స్థానం సాధించిందని ఆయన తెలిపారు. అండర్ 14 బాలికల జట్టులో లాస్య,కావ్య,ప్రవస్వీ,దేవి,కల్పన,విలక్షణ,శ్రావణ భార్గవి, నివేదిత,సాహితీ,శ్రావణి,అనురాధ,ఆశ్వితబాలుర విభాగంలో బాలు,కార్తీక్,దీక్షిత్,లక్ష్మణ్,నవదీప్,నందు,సాయితేజ,గణేష్,సాయి నయన్, శ్రీరామ్,శివకుమార్,నమృత్,టీమ్ కోచ్ లుగా మల్లీశ్వరి,శ్రీనాథ్ టీమ్ మేనేజర్లు గా ప్రవీణ్,నర్సింలు వ్యవహరిస్తున్నారని కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.

# క్షయ నిర్మూలనకు అవగాహన సదస్సులు నిర్వహించాలి..

## ...జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్




మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 30:క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. కోరుట్ల మండలం ఏరియా ఆసుపత్రి లో క్షయ విజేతలకు టీబి అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలపై వివరించారు. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న టీబీ ఛాంపియన్స్(క్షయ విజేత)లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపి పిఎం కట్ట హరీష్, ,టీబీ సూపర్‌వైజర్ ఇమ్రాన్, ఆంజనేయులు,మల్లికార్జున్ టీబీ అలర్ట్ ఇండియా జిల్లా బాధ్యులు దాసరి అనిల్ ,శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలి



యాచారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్
-మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రధాన అనుచరుడు గజ్జి రామకృష్ణ యాదవ్
-గత మూడు నెలలుగా వైస్ చైర్మన్ పదవి గురించి
-ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన గజ్జి రామకృష్ణ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుందని, ఛైర్మన్ పదవి ఇబ్రాహీంపట్నం నాయకులకు వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డి సంబంధిత శాఖ మంత్రికి అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు ప్రచారం జరుగుతుందని గజ్జి రామకృష్ణ యాదవ్ అన్నారు. రెండు మూడు రోజుల్లో నియామక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఉన్నందున, గత మూడు నెలలుగా వైస్ చైర్మన్ పదవి గురించి మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన యాచారం మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ కు వైస్ చైర్మన్ పదవి వస్తుందని గట్టి నమ్మకం ఉన్నట్లు తెలుస్తుంది. గజ్జి రామకృష్ణ యాదవ్ ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డికి నమ్మకం అయినా వ్యక్తి. ఎంఎల్ఏ కి ప్రధాన అనుచరుడిగా కూడా పేరు పొందినాడు. అదే నమ్మకం తో వైస్ చైర్మన్ వస్తుందని నమ్మకం. జనరల్ కోటలో చైర్మన్ పదవి ఉన్నందున ఆ పదవి ఇబ్రాహీంపట్నం మండలానికి వెళితే వైస్ చైర్మన్ పదవి పక్క మండలానికి తప్పకుండా వస్తుందనే నమ్మకం తో బీసీ నాయకుడయిన గజ్జి రామకృష్ణ యాదవ్ నమ్మకం తో ఉన్నాడు. యాచారం మండలానికి చెందిన నాయకుడు గజ్జి రామకృష్ణ యాదవ్ ఉన్నందున అతనికే వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని విశ్వసనీయ సమాచారం ఉన్నది. చైర్మన్ పదవి ఇబ్రాహీంపట్నం మండలానికి వెళ్ళే సమాచారం ఉన్నది కావున వైస్ చైర్మన్ యాచారం మండలానికి తప్పకుండా వస్తుంది అనే నమ్మకం తో యాచారం మండలం సీనియర్ నాయకులు, ఇబ్రాహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నట్లు సమాచారం తెలుస్తుంది. చైర్మన్ పదవి ఇబ్రాహీంపట్నం మండలానికి ఇచ్చినప్పుడు వైస్ చైర్మన్ పదవి యాచారం మండలానికి ఇస్తే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. గజ్జి రామకృష్ణ యాదవ్ వైస్ చైర్మన్ పదవి నాకే వస్తుంది గట్టి నమ్మకంతో ఉన్నానని తెలియపరిచారు.

# హెచ్ఐవీ పట్ల అందరికీ అవగాహన కల్పించాలి




మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 30: ప్రజలు, హెచ్ఐవి,ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని, హెచ్ఐవీ పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి వైద్య సిబ్బందికి సూచించారు. డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను పురస్కరించుకొని గోడ పత్రికలు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి అనేది హ్యూమన్ ఇమ్యూనో డెఫిషియన్సీ వైరస్ (మానవుని శరీరం రోగ నిరోధక శక్తిని క్షీణింప చేయునది) ద్వారా వస్తుందని,వాడిన సిరంజీలు తిరిగి వాడినా, హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారి బ్లడ్ ఇతరులకు ఎక్కించి నప్పుడు, పాజిటివ్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు ఇది సంక్రమిస్తుందన్నారు. ఇందుకు నివారణ ఒక్కటే మార్గం అని, అలాగే హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులతో తిరిగినా,కలిసి భోజనం చేసినా కరచాలనం చేసినా, వారు వాడిన వస్తువులు మనం తాకినా హెచ్ఐవీ రాదని, హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏఆర్టి సెంటర్ ద్వారా ఉచిత ముందులతో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ జీవితాంతం జీవించ వచ్చని తెలిపారు. 2030 నాటికి హెచ్ఐవీ లేని సమాజం స్థాపనే మన అందరి లక్ష్యమని ఈ విధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించి సమాజ ఆరోగ్యానికి తోడ్పడాలని తెలిపారు. హెచ్ఐవీ బాధితులను అందరితో సమానంగా చూడాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,ఐసిటిసి సిబ్బంది, ఎస్ ఎస్ కె సిబ్బంది, వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ట్రేని ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి

## గురుస్వామి 18వ మహా పడి పూజ



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోరంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అజీజ్ నగర్ వద్ద జై శ్రీరామ్ మహా పాదయాత్ర భాగంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడి పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు ప్రతి సంవత్సరం మహా పాదయాత్రగా శబరిమల యాత్ర నిర్వహించడంలో అల్లం శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. యాత్ర పూర్తిచేసి హైదరాబాద్ చేరుకున్న తర్వాత నిర్వహించిన ఈ పడి పూజ, భక్తుల మధ్య విశేష ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. పూజా ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ ఈ కార్యక్రమం మరింత వైభవంగా జరుగుతోంది. ఈ విశిష్ట కార్యక్రమంలో కూడల గణేష్ గురుస్వామి, గోనే వీరేందర్ రెడ్డి గురుస్వామి, బండారి శివకుమార్, తదితరులు పాల్గొని, అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమం సందర్భంగా గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డిను శాలువాతో సత్కరించారు. మహా పడి పూజ కార్యక్రమం ఆధ్యాత్మిక సాధనకు మార్గదర్శకంగా నిలిచింది. అయ్యప్ప స్వామి భక్తులు ఈ మహా పాదయాత్రను విశేష భక్తితో కొనసాగిస్తూ, తమ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని అంకితభావంతో కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం భక్తుల సమన్వయానికి ప్రతీకగా నిలుస్తూ, అయ్యప్ప స్వామి ఆరాధనలో నిలిచారు.

## ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ గుర్రంపోడు:నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డిని హాలియాలోని వారి నివాసంలో శనివారం గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి,బల్గూరి నాగేష్ గౌడ్, గుర్రంపోడు మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా,మాజీ ఉపసర్పంచ్ పగిళ్ల లాలయ్య, గుండెబోయిన కిరణ్ కుమార్, రావుల ఏడుకొండలు(టీ.కే)గౌడ్, జాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి నివాసంలో ఆర్యవైశ్య నాయకులు




తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పెద్దలు, ప్రముఖ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎం.ఎల్.ఎ. ప్రకాష్, అమరవాది లక్ష్మీనారాయణ, గణేష్ గుప్తా, చింతల్ రవీందర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ఆర్యవైశ్య సామాజిక హక్కులు, సంఘటనలు, మరియు సంక్షేమ పథకాలు పై చర్చలు జరిపి, ఆర్యవైశ్య సంఘానికి అందిన నవరత్నాలు మరియు పోషణ పథకాలు గురించి ముఖ్యంగా మాట్లాడారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నోముల నర్సింహయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు

మన సాక్షి గొంతుక ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గంనవంబర్ 29 నాగార్జున సాగర్ నియోజకవర్గం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, దశాబ్ద కాలం పాటు శాసనసభలో పేద ప్రజల గొంతుక వినిపించిన మహానేత, అసెంబ్లీ టైగర్ నోముల నర్సింహయ్య యాదవ్ 4వ వర్ధంతి.సందర్భంగా ఆ మహానేతకు ఇవే మా ఘన నివాళులు

గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ప్యాక్స్ వైస్ చైర్మన్





## అంజన్న సన్నిధిలో కార్తీక మాసం చివరి రోజు భక్తుల రద్దీ

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు స్వామివారికి కార్తీకమాసం చివరి శనివారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీతో భక్తుల సందడి నెలకొంది. స్వామివారికి తల నీలాలు సమర్పించి,కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా రాగి చెట్టు వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

# మంచాల మండలంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాజకీయ నూతన జేఏసీ కమిటీలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మాదిగ రాజకీయ జేఏసీ కమిటీలు వేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పలాటి సుధాకర్, ఉపాధ్యక్షులు ఉబ్బల శీను, ప్రధాన కార్యదర్శి మంకు శేఖర్, నవీన్ ను ఎన్నుకున్నారు. మాదిగ జేఏసీ మండల కమిటీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, పలాటి యాదయ్య, ప్రధాన కార్యదర్శి బొట్టు రమేష్, కార్యదర్శి దుబ్బాక సూర్యం, సహ కార్యదర్శి యాదయ్య, కోశాధికారి కుండి గారి శ్రవణ్, అధికార ప్రతినిధి శివరాల పాండు, సలహాదారులు గ్యార జగన్, కాళ్ల జంగయ్య, దామరి భూపాల్, గ్యార దేవేందర్, జోగు శంకర్, అంకాల లింగ రాములు ను అనుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావు గళ్ళ బాబు, ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ అధ్యక్షులు బోసు పల్లి ప్రతాప్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 10వ తేదీన ఇబ్రహీంపట్నంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ ఐక్యవేదిక సభకు మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ, ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ చింతకింది కాసిం రానున్నారు. ప్రతి ఒక్కరు రావాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని వారు అన్నారు. అంతిమంగా మాదిగలకు న్యాయమైన డిమాండ్లను సుప్రీంకోర్టు గౌరవిస్తూ తక్షణమే అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న అంబేద్కర్ వాదులంతా రాజకీయా పార్టీలకు అతీతంగా ఈ సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## నంది వనపర్తి గౌతమీ విద్యాలయంలో ఘనంగా జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గౌతమి విద్యాలయంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ బోధన అందించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.





## తండ్రి జ్ఞాపకార్థంతో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ



మున్సిపల్ కౌన్సిలర్, మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేటమండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని ,కేసిరెడ్డిపల్లి గ్రామంలో మున్సిపల్ కౌన్సిలర్, మల్లవరం అరవింద్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం బస్టాండ్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. శనివారం గ్రామం మధ్యలో గల చౌరస్తా వద్ద బస్టాండ్ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ మల్లవరం దివ్యతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ లేక బస్సు కోసం వేచి ఉండే వారు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయన తండ్రి కీ. శే. రిటైర్డ్ టీచర్ మల్లవరం పాపిరెడ్డి జ్ఞాపకార్థం రూ. 3లక్షల వ్యయంతో బస్టాండ్ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి పాటు పడుతూ గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లవరం పురుషోత్తంరెడ్డి. యాదండ్ల బాస్కర్ గౌడ్, తిరుపతిగౌడ్, కండారపు రాజమౌళి, బాల్నె రమేష్, తుడుం రాజు, గాదపాక లింగం, తాళ్లపల్లి సిద్దిరాజయ్య, మామిడాల పర్షయ్య, తుడుం మధు. భైరగోని బాల నర్సయ్య పలువురు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



రైతు పండుగ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా బచ్చన్నపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దేశంలో ఎక్కడా కూడా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్క రూపాయి రుణమాఫీ చేశారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు పెద్ద మొత్తంలో వేలాది కోట్ల రుణాలు మాఫీ చేస్తుందని కానీ రైతులను పట్టించుకోదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం రైతులు పేదల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ఓ-శ్రీధర్, ఆయిల్ఫెడ్ జిల్లా ఇంచార్జి-శంకర్, ఎంఏవో-విద్యాకర్ రెడ్డి, హెచ్ ఓ-రవికాంత్, ఏఈవోలు- పి.రాజు,భాగ్య, హారిక, విఘ్నేశ్వరి, కర్ణాకర్, జయరాజు.ఆయిల్ఫెడ్ ఏరియా అధికారి -పి.శశికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, ఆముదాల మల్లారెడ్డి, ఎండి మసూద్,హరిబాబు, వేముల వెంకట్ గౌడ్, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు,ఎద్దు హరీష్, బోయిని కొండ స్వామి, సందెల రాములు, దిడిగా రమేష్ .పోతుల రాముల యాదవ్ ,కోక్కలకొండ బాబు,నిమ్మ కరుణాకర్ రెడ్డి,వద్ది ఎల్లయ్య, చింతల కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.